# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 10 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## టైపిస్టు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ములుగు:** జిల్లా ప్రత్యేక న్యాయస్థానంలో ఒప్పంద ప్రాతిపదికన టైపిస్టు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అత్యాచార, పోక్సో చట్టం కేసుల సత్వర విచారణ కోసం ఏర్పాటు చేసిన ఈ న్యాయస్థానంలో ఒక పోస్టును భర్తీ చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.19,500 వేతనం చెల్లించనున్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతతో పాటు, ఆంగ్ల టైపు రైటింగ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. 2026 అక్టోబర్1 నాటికి 18 నుండి 34 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ఎస్సి, ఎస్టి, బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది. టైపింగ్ నైపుణ్య పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. 20కి మించి దరకాస్తులు వస్తే నిబంధల ప్రకారం అర్హత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేస్తారు.

విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు, పుట్టిన తేదీ, సామాజిక వర్గం, స్థానికతకు సంబంధించిన ధృవపత్రాల ధృవీకరించిన ప్రతులను దరఖాస్తుతో జతచేయాలి. పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ప్రధాన న్యాయస్థానం, ములుగు చిరునామాకు స్పీడ్ పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలి. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులు చేరాలి. నేరుగా దరఖాస్తులు స్వీకరించరు. పూర్తి వివరాలను ములుగు జిల్లా న్యాయస్థానం వెబ్‌సైట్‌లో పరిశీలించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వివరించారు.

# పొరపాట్లు లేకుండా పకడ్బందీగా భూ సర్వే

కలెక్టర్ ప్రతిమాసింగ్

**ప్రజాపక్షం/మెదక్:** భూ రీసర్వే ప్రక్రియలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు.హవేలీ ఘనపూర్ మండలం శాలిపేట్ గ్రామంలో భూభారతి భూముల రి సర్వే ను ఏడి సర్వే కిషన్ , తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.గ్రామ పరిధిలో మొత్తం .534 ఎకరాల రెండు కుంటల భూమి ఉండగా ఇప్పటివరకు సుమారు ..278 ఎకరాల 27 కుంటల మేర సరిహద్దుల నిర్ధారణ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూమి 341 ఎకరం 5 కుంటలు ఇనామ్ ల్యాండ్ 17 కుంటలు ,అసైన్డ్ ల్యాండ్ 240 ఎకరా లు12 కుంటలు శిఖం ల్యాండ్61 ఎకరాలకు సంబంధించి ఇంతవరకు సర్వే కంప్లీట్ చేయడం జరిగింది మిగిలిన సర్వే ప్రక్రియ రైతు వారి ఆధీనంలో ఉన్న భూములను సర్వే నిర్వహిస్తున్నామని దీనిలో హెచ్చుతగ్గులు ఏమైనా ఉంటే నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని పునః పరిశీలన పగడ్బందీ మ్యాపులతో డిజిటల్ సర్వే పూర్తవుతున్నారు ఒకరి భూమి మరొకరికి పోయే ఆస్కారం ఉండదని వివరించారు ఆధునిక సాంకేతికతను వినియోగించి, పాత రికార్డులతో సరిపోల్చుతూ భూముల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. సరిహద్దుల విషయంలో రైతుల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని సూచించారు. రీసర్వే తర్వాత రికార్డులు మరింత స్పష్టంగా ఉండి, భవిష్యత్తులో యాజమాన్య సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగావకాశాలు

## కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎలక్షన్‌గా జాబ్ మేళా నిర్వహించినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని పుష్పా గ్రాండ్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 148 కంపెనీల ప్రతినిధులు పాల్గొని, సుమారు 12 వేల ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇంటర్వ్యూలు చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి యువత భారీగా తరలిరావడంతో జాబ్ మేళా ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, విమానయాన తదితర రంగాల్లో ఉద్యోగాలు పొందేందుకు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీసీసీ అధ్యక్షుడు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు చల్లూరి మధు, భువన సుందర్, దండు రమేష్, దెబ్బేట రమేష్, పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాజేందర్, ఇస్లావత్ దేవన్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, జిల్లా అధికారులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మాయలో పడొద్దు

షీ టీమ్ ఎస్ఐ ఎం.స్వాతి




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** మహిళలపై జరిగే నేరాల అదుపులో అందరూ భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం నేరాలను అదుపు చేయవచ్చని షీ టీమ్ ఎస్ఐ స్వాతి అన్నారు.వరంగల్ గీసుకొండ లోని గంగాదేవిపల్లి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం షీ టీమ్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, మహిళలపై జరిగే సైబర్ నేరాలపై, అవగహన కలిగివుండాలని ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.స్వాతి, కాలేజీ ప్రిన్సిపాల్, టీచర్స్, హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, ఉమెన్ కాన్స్టేబుల్ పూర్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గారూ.. మీరే దిక్కు

వరి రైతు ఆవేదన

**ప్రజాపక్షం/తాడ్వాయి:** ఆరుగాలం కష్టించి, అప్పు చేసి మందులు చల్లి పంటచేతికి వచ్చె సమయానికి నీరు పెట్టలేక ఎండిపోతుండంతో ఆందోళన చెందుతున్నారు బీరెల్లి గ్రామ రైతులు. పంట చిరు పొట్ట దశలో ఉండడం నీరు ఎక్కువగా అవసరమయ్యే తరుణంలో విద్యత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ సమాయానికి విద్యుత్ ఇవ్వకుండా, ఎప్పుడు ఇస్తున్నారో కనీస సమాచారం లెకుండా ఉండడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం పన్నెండు గంటల ఉచిత త్రీఫేజ్ విద్యుత్ అని చెప్తున్న గ్రామాలలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. రోజుకు ఆరు గంటల సరఫరా చేస్తున్నారని అది కూడా లో వోల్టేజ్ తో అవ్వడం తో రైతులు తమ పంటకు నీరు అందించలేని అసహాకస్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క జోక్యం చేసుకుని ఇరవైనాలుగు గంటల విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బాగే రాములు, పూజారి సమ్మయ్య, బాసాని లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ఘనంగా రావణ వధ ఉత్సావాలు



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని రామ్‌లీలా మైదానంలో ఈ ఏడాది దసరా సందర్భంగా నిర్వహించనున్న రావణ వధ ఉత్సావాలను ఘనంగా నిర్వహించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని హిందు ఉత్సవ సమితి గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈవేడుకలను ఈసారి మరింత వైభవంగా జరిపేందుకు కమిటి సభ్యులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రామ్‌లీలా మైదానాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో హిందు ఉత్సవ కమిటి గౌరవ అధ్యక్షురాలు గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ సలహాదారుడు ఉపసర్పంచ్ చంటి స్వామి కమిటి అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్ పాల్గొని ఉత్సావాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. దసరా పండగ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని పాలకవర్గం సంకల్పించింది. గూడూరు మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తు వస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈఏడాది రావణ వధ ఉత్సవాలు గూడూరులో ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం హిందు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మహా దివ్య పడిపూజ మహోత్సవం



ప్రజాపక్షం/నర్సంపేట: పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 21వ ఉత్తర ఫాల్గుణ నక్షత్ర పడిపూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పెడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి అష్టాభిషేకాలు, మహాకలశాభిషేకం, పుష్పాభిషేకం, పంబా ఆరాట్టు, పల్లకిసేవ నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించారు. భజనలు, శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పదునెట్టాంబడిపై నిర్వహించిన పడిపూజ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మంగళవాయిద్యాలు, నృత్యాల నడుమ అయ్యప్పస్వామిని పల్లకిలో మాడవీధుల గుండా ఊరేగించారు. కళ్యాణరాముడు, రంగనాథ్ బృందం భజనలు భక్తులను అలరించాయి. పెడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మతో పాటు పలువురు నాయకులు, ట్రస్ట్ సభ్యులు, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో బతుకమ్మకు విశిష్ట స్థానం



ప్రజాపక్షం/ములుగు: స్థానిక వేద వ్యాస ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రధానాచార్యులు పోశాల వీరమల్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పోశాల వీరమల్లు మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు నిదర్శనమన్నారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం విజయదశమి పండగ విశిష్టతను వివరిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీరాముడు రావణాసురుడిపై, దుర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన విజయాలను స్మరించుకుంటూ ఈ పండగను జరుపుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అసూయ, అహంకారం వంటి చెడు లక్షణాలను విడిచిపెట్టి సత్యం, ధర్మం, న్యాయం, మానవతా విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు. పండగలు ఐక్యత, సోదరభావం, నైతిక విలువలను పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు సూర్యప్రకాష్, రాజయ్య, ఉపాధ్యాయులు హనుమంతు, భవాని, మాలతి, రామ్మోహన్, కృష్ణవేణి, అక్షిత, సుజాత, అనూష, రమ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/గూడూరు: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు ఆడపడుచులు సిద్ధమవుతున్నారు. ప్రకృతిని పూజిస్తూ పూలను దేవతగా భావిస్తూ కుటుంబ సౌభాగ్యం పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ మహిళలు యువతులు సంబరాలు జరుపుకుంటారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోనూ బతుకమ్మ పండుగ సందడి నెలకొననుంది. బతుకమ్మ అంటేనే పూల పండుగ ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు గునుగు బంతి చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత పూలను వరుసలుగా గుండ్రంగా పేర్చి పైభాగంలో గౌరమ్మను ప్రతిష్ఠించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. పూల సౌందర్యం సంప్రదాయ పాటలు మహిళల సమూహనృత్యాలు కలగలిసి పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొస్తాయి. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఈ పండుగలో చెరువులు పంట పొలాలు పూల మొక్కలు గ్రామీణ జీవనశైలి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా చిన్నారులు బాలికలు మట్టితో బొడ్డెమ్మను ఏర్పాటు చేసి పూలతో అలంకరించి పూజలు చేస్తారు. ఈ వేడుకలు గ్రామీణ జీవన విధానంలో తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో శనివారం జరగనున్న బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ తెలిపారు.అదేవిధంగా పట్టణ ప్రజలను దీర్ఘకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదను విడతల వారీగా నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. వేడుకలు జరిగే ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణ సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని ఆమె చెప్పారు.పండుగకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో చంటి స్వామి కుమార్ పత్యం వెంకన్న గార్లపాటి శిరీష రాజేష్ గౌని శిరీష శోభన్ శ్రీనువాస్ ఏకాంబరం శ్రీపాల్‌రెడ్డి భద్రమ్మ రూసూల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుతో పారదర్శక పాలన



ప్రజాపక్షం/ములుగు: సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరుగుతుందని, ప్రజా భాగస్వామ్యంతో సుపరిపాలన సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్, సంపత్‌రావు అన్నారు. సమాచార హక్కు వారోత్సవాలు...2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం సమావేశాన్ని సకాలంలో అందిస్తూ పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, జిల్లా నుండి మండల స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమాచార అధికారులు చట్టం నిర్దేశించిన గడువులోగా సమాచారం అందించాలని, సెక్షన్ 4(1)(బి) ప్రకారం వెల్లడించాల్సిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, జిల్లా అధికారులు, ప్రజా సమాచార అధికారులు, ప్రజా సమాచార అధికారులు, పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ



ప్రజాపక్షం/జనగామ టౌన్: ప్రకృతి పట్ల కృతజ్ఞతలకు, తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాముని పావని కుమారి అన్నారు. శుక్రవారం ధర్మకంచలోని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పూర్వీకులు అందించిన సంప్రదాయలను కాపాడుకుంటూ, సాంస్కృతిక విలువలు, ఐక్యత, ప్రకృతి పరిరక్షణకు అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు రజిత, నీతా, రేఖ, జ్యోతి, ప్రియదర్శిని, పాల్గొన్నారు.

## పాలకుర్తి సోమేశ్వరుని హుండీ ఆదాయం రూ.21.98లక్షలు

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి ఆలయ హుండీ ద్వారా రూ.21.98లక్షలు ఆదాయం సమకూరినట్లు ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. మార్చి 24 నుంచి అక్టోబర్ 9 వరకు 200 రోజుల పాటు భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం ఆలయ కళ్యాణ మండపంలో లెక్కించారు. 5.58 గ్రాముల మిశ్రమ బంగారం, 1.359 కిలోల మిశ్రమ వెండితో పాటు విదేశీ కరెన్సీ లభించినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, సేవా ట్రస్ట్ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఆగ్రహం

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. రిజిస్ట్రేషన్ల సమయంలో రైతులతో తహశీల్దార్ మోసిన్ దురుసుగా వ్యవహరిస్తున్నారని బొత్తలపర్రె సర్పంచ్ రవి నాయక్ ఆరోపించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి మొరం కోసం సర్పంచ్లు సొంతంగా డీజీలు చెల్లించాల్సి నిబంధనలపై పలువురు సర్పంచ్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. పలు ఆరోపణలతో సమావేశంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్ నాయక్, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు టీ-షర్టులు పంపిణీ

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ఏంఏ్యీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక డైన కాటారం రాజశేఖర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ చేసారు.విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సాహించడంతో పాటు వారిలో క్రీడా స్ఫూర్తి,ఐకమత్యం,క్రమశిక్షణ పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసు కురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ చెమ్మల సుధీర్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొనికెల రాజేందర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా మహా అన్నదానం

ప్రజాపక్షం/మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో మహాలయ పితృపక్ష అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ అర్చకులు సుదర్శన్ భట్టర్ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని రామాలయ కమిటి సభ్యులు చేపట్టారు.ఈ సందర్భంగా అర్చకులు సుదర్శన్ భట్టర్ భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాలయ అమావాస్య సందర్భంగా తమ కుటుంబాలలో మరణించిన పెద్దలను స్మరించుకుంటూ, వారి ఆత్మశాంతి కోసం భక్తులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గంట్ల రంగారెడ్డి, ఉల్లి శ్రీనివాసరావు, బోనగిరి సత్యనారయణ, బూరుగు దిలిప్ కూమార్, పువ్వాడ నరసయ్య,బోడ రూప్లా, కోంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రాంబాబు, పాల్గొన్నారు.

## దేవాలయ భూమికి హద్దులు ఏర్పాటుచేయాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: షాపల్లి గ్రామంలో సర్వే నంబర్ 54లో మిగిలిన మూడు ఎకరాల భూమిని హనుమాన్ దేవాలయ మాన్యంగా గుర్తించి హద్దులు ఏర్పాటుచేయాలని బీజేపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్ గౌడ్ కోరారు. అలాగే సర్వే నంబర్ 135లోని 2 ఎకరాల 24 గుంటల ఇనాం భూమికి సంబంధించిన పాత రికార్డులను పరిశీలించి గ్రామ పంచాయితికి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహాశిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మన్‌కీ బాత్ మండల కన్వీనర్ షాపల్లి, బీజేపి నాయకులు ఏడెల్లి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## షాపల్లిలో క్లాత్ బ్యాగుల పంపిణీ

ప్రజాపక్షం/జఫర్‌గడ్: బాలవికాస ఫౌండేన్ ఆధ్వర్యంలో దాతలు కొడారి యాకయ్య, ఎండీముస్తఫా, ఊకంటిపద్మ, యాతం మమత తమ సొంత ఖర్చులతో సమకూర్చిన క్లాత్ బ్యాగులను శుక్రవారం గ్రామస్థులకు పంపిణి చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు క్లాత్ బ్యాగులను ఉపయోగించాలని ఈ సందర్భంగా కోరారు.



## వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

**19 అంశాలు ఆమోదం..15 అంశాలు వాయిదా**

ప్రజాపక్షం / జనగామ : జనగామ మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి అధ్యక్షతన జరిగింది. 34 అంశాలతో ఎజెండా ప్రవేశపెట్టగా 19 అంశాలను కౌన్సిలర్ ఆమోదించింది. 15 అంశాలను వాయిదా వేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు అంశాలపై చర్చ జరగగా మున్సిపల్ ఛైర్ పర్సన్ సమాదానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ జనగామ మున్సిపాల్టీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మరికొన్ని నిధులకు హామి ఇవ్వడం జరిగిందని, ఇటీవల పట్టణ పరిశుభ్రత కోసం కొనుగోలు చేసిన 16 ఆటోలను పట్టణంలోని అన్ని వార్డుల్లో తిప్పడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ బూష పర్వతాలు, కౌన్సిలర్లు కిష్టయ్య, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, అండాలు, పాల్గొన్నారు.



## పండగ వేళ ప్రజారోగ్యానికి ప్రాధాన్యం..వాటర్ ట్యాంక్ శుభ్రత

ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణలో అమావాస్య, విజయదశమి వంటి పండగల సందర్భంగా ఇళ్లలో నీటి వినియోగం తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ కోలా లక్ష్మ ణ్ పాలకవర్గం ఆదేశాల మేరకు గ్రామంలోని తాగునీటి వాటర్ ట్యాంకును శుభ్రం చేసే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంపుమాన్ కాశబోయిన కృష్ణమూర్తి స్వయంగా ట్యాంకులోకి నాచు, లాంటి వ్యర్థాలను తొలగిస్తూ శుభ్రం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, గ్రామ పంచాయతీ ఎప్పటికప్పుడు ఇలాంటి చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయపడ్డారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

**రాష్ట్ర సమాచార అదనపు సంచాలకులు డిఎస్ జగన్**



ప్రజాపక్షం/హనుమకొండ : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని, వారి చురుకైన పాత్ర అత్యంత విలువైనదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ అన్నారు. శుక్రవారం వరంగల్ ప్రెస్ వేదికగా లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియస్ జగన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ లో సుధీర్ఘ కాలంగా పని చేసిన తాను జర్నలిస్టు సోదరులతో జిల్లా అభివృద్ధి పరంగా ఎన్నో సూచనలు తీసుకోవడం, వాటిని జిల్లా అధికారులకు అందచేయడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాల అమలు విజయవంతమైందని తెలిపారు.దేశ ప్రజలు మెచ్చే జాతర మేడారం విజయవంతం కావడానికి జర్నలిస్టుల కృషి గొప్పదని తెలిపారు. ఈ సందర్భంగా తమ సంస్థ సభ్యులు పి.వి.మదన్ మోహన్ జర్నలిస్టు సత్కార కార్యక్రమాన్ని భుజాన వేసుకొని అరవై మంది జర్నలిస్టులతో పాటు పూర్వ డిపిఆర్వోలను భాగస్వామ్యం చేయడం మహత్తర విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో విడిజి1 రమణా రెడ్డి,పిఆర్వో అజీత్,చీప్ కోఆర్డినేటర్ టి. నరేందర్ పిడిజిలు కన్నా పరుశరాములు ,పొట్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, అద్యక్ష కార్యదర్శులు వైద్యం రాజ గోపాల్, నరహరి, పరికిపండ్ల వేణు, అవార్డు గ్రహీతలు గడ్డం కేశవమూర్తి, బిఆర్ లెనిన్, తోట సుధాకర్, కక్కెర్ల అనిల్, రాజ్ నారాయణ, వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,వెంకట రమణ, వహీద్ గుల్షన్, దయాసాగర్, రవీందర్ రావు, కెకె, క్రిష్ణ మోహన్, పెద్దీశ్, సోమ నర్సయ్య, రాజేంద్రప్రసాద్, సాయిరాం, యంసాని శ్రీనివాస్‌తో పాటు సుధీర్ఘకాలంగా ఫోటో జర్నలిస్టు సేవలందిన సకినాల శ్యాం, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లయన్ పెండెం వేణుమాధవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# ఆర్ట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రతి ఆడపడుచుకు ఎంతో ప్రత్యేకమైనదని, తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పండుగ మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబమని రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేటి సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య పెరుగుతున్న విభేదాలను పరిష్కరించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, మహిళలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సాధించుకునే దిశగా ముందుకు సాగాలని అన్నారు. బతుకమ్మ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సామాజిక సమైక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి, బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే సంప్రదాయాలను కాపా డేందుకు దోహదపడతాయని తెలిపారు.కుడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన గొప్ప విద్యాసంస్థ అని అన్నా రు. ఈ కళాశాలలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసి ంహారావు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు వం టి ప్రముఖులు విద్యనభ్యసించడం గర్వకారణమని పే ర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహి ళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూ లతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అన ంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సీనినటుడు చంద్రశేఖర్



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం సినీ నటుడు చంద్రశేఖర్( చత్రపతి శేఖర్) దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్‌లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. కాగా చత్రపతి, ఈగ, ఆర్ ఆర్ ఆర్, మగధీర, సై,సింహాద్రి, విక్రమార్కుడు, తథితర సినిమాలలో నటించారు. చత్రపతి సినిమాతో చంద్రశేఖర్ పేరు చత్రపతి శేఖర్ గా పేమస్ అయ్యారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, అరుణ్, శ్రీకాంత్, బద్రు, శ్రీనివాస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తాళ్ళ మల్లేశంకు ఘన నివాళులు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ ఉర్సు బైపాస్ రోడ్ గల తాళ్ళ పద్మావతీ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ తాళ్ళ పద్మావతీ,లర్నర్స్ ల్యాండ్ విద్యాసంస్థల చైర్మన్ దివంగత తాళ్ళ మల్లేశం సంతాప సభ జరిగింది. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, వివిధ విద్యార్థి సంఘాలు, వరంగల్ పరిధిలోని ప్రముఖ ప్రైవేటు స్కూల్ యాజమాన్యుల, కుటుంబ సభ్యులు, భార్య తాళ్ళ ఝాన్సి, కుమారులు తాళ్ళ వంశీ, వరుణ్, కోడళ్ళు చైతన్య, వైష్ణవి, విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాళ్ల మల్లేశం కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే వేంకటేశ్వర్ రావు మాట్లాడుతూ చైర్మన్ తో తనకి దాదాపు 30 సంవత్సరాల అనుబంధం ఉందని తెలిపారు. చైర్మన్ మరణం కళాశాల కుటుంబానికి తీరని లోటని, వారి ఆలోచనలు, ఆశయాలు తమకు ఎల్లప్పుడు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. అందరికి కడుపునిండా కళాశాల అభివృద్ధికి చేసిన వారి మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. వారి మరణం కళాశాలలకు, కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుచ్చి బాబు,ఎప్పుడు స్మరణీయంగా నిలిచి పోతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ కూమరులు తాళ్ల వంశీ వరుణ్ క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావం గొప్పగా ఉండేవని, వారు చూపిన మార్గంలో పయనిస్తూ కళాశాల అభివృద్ధికి మరింత కృషి చేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

## సమాచార శాఖ అధికారులను సన్మానించిన వరంగల్ ప్రెస్ క్లబ్



ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్‌గా భాధ్యతలు చేపట్టి మొదటి సారిగా వరంగల్ విచ్చేసిన డీఎస్ జగన్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఐఅండ్ పీఆర్ జాయి ంట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ, పూర్వ డీపీఆర్వో మనోహరాచారి, వరంగల్ జిల్లా డీపీఆర్వో ప్రేమలత, ఖమ్మం డీపీఆర్వో గౌస్ పాషా, రిటైర్డ్ ఉద్యోగి విధుమౌళి లను ప్రెస్ క్లబ్ వచ్చిన సందర్భంగా శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. వారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సుధాకర్, ఈసీ మెంబర్లు నయీంపాషా, అంజి పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం / వేలేరు : హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామంలో 9వ వార్డులోని ముప్పారపు సుధాకర్ నివాసం నుండి బతుకమ్మ ఆడే స్థలం జంగం కుంట వరకు గ్రామపంచాయితీ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈసంధర్భంగా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా ఈపనులు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,పంచాయితీ కార్యదర్శి జితేందర్ రెడ్డి,వార్డు సభ్యులు గ్రాస్తులు పాల్గొన్నారు .

**వేలేరులో త్రాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం**

వేలేరు మండలకేంద్రంలో సర్పంచ్ బిల్ల యాదగిరి ద్వర్యంలో త్రాగునీటికోసం పైప్‌లైప్ పనులను ప్రారంబించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,పంచాయితీ కార్యదర్శి విజయ,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. వరంగల్ సీపీ శ్వేత ఆదేశాల మేరకు శుక్రవారం బచ్చన్నపేటలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల పరిసరాలలో పాన్‌షాపులు, కిరాణ దుకాణాలలో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆకస్మిక తనిఖీ ని ర్వహించింది. డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజా యి, ఇతర మత్తు పదార్థాల కోసం తనిఖీ చేశారు. విద్యార్థులకు సిగరెట్లు, పొగాకు ఉ త్పత్తులు, గంజాయి విక్రయించవద్దని సూచించారు.

## ఉచితంగా మందుల పంపిణి

ప్రజాపక్షం/దేవరుప్పుల: అనాథ వృద్దులకు అండగా నిలుస్తూ సుందర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందిస్తోంది. గత ఐదేళ్లుగా సీతారాంపురంలోని ప్రేమా సదన్ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్దులకు ప్రతి నెలా రూ.8వేల నుంచి రూ.10వేల విలువైన మందులను ఉచితంగా పంపిణి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ సతీమణి ఏల మంజులత వృద్ధాశ్రమాన్ని సందర్శించి మందులు, పండ్లు పంపిణి చేశారు. వృద్దుల ఆశీర్వాదాలే తమ కుటుంబానికి కొండంత బలమని ఆమె పేర్కొన్నారు.

## లారీ ఢీకొని వృద్దునికి తీవ్రగాయాలు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు లారీ ద్వీచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో గాయపడిన వృద్దుడిని స్థానికులు ఆంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలం ఈపీ తండాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్మశానవాటిక వద్ద పేకాట..పోలీసుల దాడి!

ఐదుగురి పట్టివేత..రూ.16,870 నగదు, నాలుగు బైకులు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

**ప్రజాపక్షం/నెక్కొండ:** స్మశానవాటికను పేకాట స్థావరంగా మార్చుకున్న ఐదుగురిని నెక్కొండ పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని చిన్న కోర్పోలు స్మశానవాటిక వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా గ్రామానికి చెందిన బొద్దుపల్లి యాకయ్య, చింతల అశోక్, గబ్బర్, ఇంద్ల శ్రీను వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 16,870 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు. పంచుల సమక్షంలో వాటిని సీజ్ చేసి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. స్మశానవాటిక వద్ద పేకాట ఆడుతున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్:** కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, పాలక మండలి సభ్యురాలు అనితా రెడ్డి ఉత్సవాలను ప్రారంభించి పిల్లలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో బోధన సిబ్బంది, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు సూపరిండెంట్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన ఆర్యవైశ్య విద్యార్థులకు బంగారు పతకాలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) హనుమకొండ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు అక్టోబర్ 25న ఆవోపా భవనంలో బంగారు పతకాలను అందజేయడం జరుగుతుందని ఆవోపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొంతుల ఈశ్వరయ్య,కమటాల భాస్కర్ రావు తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 10వ తరగతి నుండి పిజి, పిహెచ్‌డి వరకు ఉన్న అన్ని కోర్సులకు, 2026–27 విద్యాసంవత్సరానికి గాను ఎంట్రెన్స్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు హనుమకొండ సుబేదారిలోని అవోపా కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను సమర్పించవలెనని, ఒక్కొక్క కోర్సులో తమకు అందిన దరఖాస్తులలో అత్యధిక మార్కులు, ర్యాంకులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. 19 లోపు దరఖాస్తుతో పాటు విద్యార్థి మార్కుల జాబితా/ర్యాంక్ కార్డు, ఫోటో, ఆధార్ కార్డు జతచేసి అందజేయాలని, మరిన్ని వివరాల కొరకు రవ్వ రమేష్ 7093035699, డాక్టర్ గన్ను నటరాజశేఖర్ 9885700695 నెంబర్ ను సంప్రదించాలని వారు సూచించారు.

# బాలాజీ మహిళా కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/నర్సంపేట :** బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో అమావాస్యకు ఒకరోజు ముందుగానే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, కోలాటాలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థినులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి డాక్టర్ వనజ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ అని, తొమ్మిది రోజులపాటు మహిళలు వివిధ రూపాల్లో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతికి ప్రతీక అన్నారు. విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమె విద్యార్థినులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో విద్యార్థులు ముందుండాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులతో పాటు సుమారు 500 మందికి పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం

గ్రామాల వారీగా క్లస్టర్ ఇన్‌చార్జిల నియామకం



**ప్రజాపక్షం/ఖానాపురం:** వరంగల్..ఖమ్మ..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండలంలోని గ్రామాల వారీగా క్లస్టర్ ఇన్‌చార్జిలను నియమించినట్లు ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె శ్రీనివాస్ తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎంఎల్‌సి ఓటరు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, ఫోటో, ఫోన్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలోని పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుకు సహకరించడం ఇన్‌చార్జిల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఖానాపురం గ్రామానికి చలిగంటి మల్లికార్జున్, అశోకనగర్కు గట్టి సారంగపాణి, బుధరావుపేటకు కోడి మల్లేష్ యాదవ్, మంగళవారిపేటకు అంగోత్ వెంకన్న నాయక్‌లను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు వెల్లడించారు. మండలంలోని పట్టభద్రులందరూ తమ గ్రామ ఇన్‌చార్జిలను సంప్రదించి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆత్మ డివిజన్ అధ్యక్షుడు బిక్షంరెడ్డి, రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్, సర్పంచ్‌లు పెసర రాణి, గోవర్ధనరెడ్డి, పిండి అనూష, భూక్యా భాను ప్రసాద్, ధనసరి రమేష్, సునీత, బత్తిని సునీల్, లింగిడి వెంకటేశ్వర్లు, స్టాలిన్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ ముందే బొడ్డెమ్మ చీరల పంపిణీ

రెడ్లవాడ బిసి కాలనీలో 27 మంది మహిళలకు ఉచితంగా చీరల అందజేత



**ప్రజాపక్షం/నెక్కొండ:** బతుకమ్మ పండగ వేళ ఆడపడుచులకు చీరలు అందించి పండగ సంతోషాన్ని పంచుకోవాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ నాయకులు ముందడుగు వేశారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలోని బిసి కాలనీలో 27 మంది మహిళలకు బొడ్డెమ్మ చీరలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండవ వార్డు సభ్యుడు పల్లకొండ వెంకన్న, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ తమ వార్డులోని మహిళలకు చీరలను అందజేశారు. బతుకమ్మ పండగకు ముందే చీరలు పంపిణీ చేయడం మహిళల్లో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఎడమ కుమారస్వామితో పాటు బిసి కాలనీ మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధానోపాధ్యాయురాలు కోడం సబితా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోడం శ్రీధర్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తూ భావితరాలకు అందజేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. కోడం సబితా మాట్లాడుతూ గునుగు పూలు, తంగేడు, కట్ల, గుమ్మడి, చామంతి వంటి తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మ భావితరాలకు భవిష్యత్తును, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కాలంలో వచ్చే కాలానుగత వ్యాధుల నుండి రక్షణ పొందుటకు పూర్వీకుల ద్వారా మనం పొందిన ఆహారం సత్తుపిండి, నువ్వుల పొడి, చలివిడి ముద్ద వంటి పదార్థాలు ఆరోగ్యాన్నిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ పిల్లలను అందంగా ముస్తాబు చేసి బతుకమ్మలతో పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాలికలు సుమారు 150 మంది తమ చేత తయారు చేసిన బతుకమ్మలతో పాఠశాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తి



**ప్రజాపక్షం/ఖానాపురం:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిడిఓ వి అద్వైత ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. ఎంపిడిఓ వి అద్వైత, ఎంఈఓ బి వెంకట్రామ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కె కుమారస్వామితో కూడిన కమిటీ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసింది. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు 42 మంది దరఖాస్తు చేసుకోగా 36 మంది, ఆయా పోస్టులకు 17 మంది దరఖాస్తు చేసుకోగా 16 మంది హాజరయ్యారు. అభ్యర్థుల విద్యార్హతలు, స్థానికత, వ్యక్తిత్వం, బాలల మనస్తత్వంపై అవగాహన తదితర అంశాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ పిఏసిఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హంస నరేందర్, పంచాయతీ కార్యదర్శి మీట్య, మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి రత్నం, తోపనపల్లి సర్పంచ్ చాగంటి మమత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, న్యాయవాది తిరుమల్ చౌహాన్, కాంగ్రెస్ నాయకులు బానోత్ శ్రీధర్, చంద్రు, వెంకన్న, యాకుబ్, రేషన్‌కార్డుల లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఈ-టెక్నో స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు పాఠశాల ప్రధానోపాయులు, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పూల పండుగ అన్నారు. అనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులలో బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో నృత్యాలు చేసి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి , అకాడమిక్ ఇన్చార్జ్ వాసుదేవరెడ్డి , ఉపాధ్యాయులు మధుకర్, సారంగపాణి, జావీద్ ఖాన్, వెంకటేష్, నాగరాజు, రమణాచారి, రాహుల్ రాజ్, మహేష్, శ్రీకాంత్, చంద్రమోహన్, ప్రశాంత్, శ్రీనివాస్, యూస్నీ రాణి, వహీదా బేగం, ఉషారాణి, ప్రవళిక, రస్మ్య, శ్వేతారెడ్డి, శ్వేత, కళ్యాణి, రజిత, స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటే విధంగా బతుకమ్మ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/వెంకటపూర్:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి సూచనమేరకు ఇటీవల వీబీ జీరామ్ జీ పథకం క్రింద ప్రతి గ్రామపంచాయితీ ఖాతాలో బతుకమ్మ పండుగను అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేస్తూ, బతుకమ్మ ఆట స్థలాలు మరమ్మత్తు మరియు లైటింగ్ ఏర్పాటు చేసేందుకు, అలాగే లోతైన ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ తగిన జాగ్రత్తలు వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ సూచించారు

## జాతీయ స్థాయికి ఎంజెపి విద్యార్థి అక్షిత్ ఎంపిక



ప్రజాపక్షం/రేగొండ: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, విద్యార్థి కట్ల అక్షిత్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల భూపాలపల్లి ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి కట్ల అక్షిత్ కుమార్ జాతీయ స్థాయి ట్రియాతలాన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం అనేది చాలా గొప్ప విషయమని ఇది జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఎంజెపి పాఠశాలకు గర్వకారణం అని ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి గురుకుల విద్యాలయానికి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



ప్రజాపక్షం/టేకుమట్ల: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని దుద్యాల, మందరోనిపల్లి సర్పంచ్‌లు సంఘీ అంజలి, మారం రవన అన్నారు. శుక్రవారం శుక్రవారం మండలంలోని దుద్యాల, మందరోనిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు,ఉప సర్పంచ్‌లు బిక్కినేని కిషన్‌రావు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలైన భూ సర్వే



ప్రజాపక్షం/రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో భూ సర్వే శుక్రవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భూ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమికి సంబంధించిన కాగితాలు, పట్టా పాసు బాండ్ పేపర్లు అగ్రిమెంట్ పత్రాలు సర్వేయర్‌కు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల చెన్నాపూర్ జిపిఓ రమేష్, సర్పంచ్ పల్లెబోయిన బిక్షపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఐఎం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని చెల్పూర్ ఎంజిఐఎం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండగ సందర్భంగా అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 22 వరకు 13 రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో చెల్పూర్‌లోని ఎంజిఐఎం పాఠశాలలో విద్యార్థినులు ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ కేరింతలతో కోలాహలం చే శారు. మధుకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి: కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనపై పోలీసుల చర్యలను ఖండిస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పట్టణ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అనధికారిక గైర్హాజరు.. ఉపాధ్యాయుడి సస్పెన్షన్

### 2022 నుంచి విధులకు దూరం

### డిఇఒ లలిత ఉత్తర్వులు



ప్రజాపక్షం/భూపాలపల్లి: విధులకు అనధికారికంగా గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుడిపై జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ) ఎల్.లలిత క్రమశిక్షణా చర్యలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) గా పనిచేస్తున్న జె.వినయ్ సాగర్ గౌడ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉపాధ్యాయుడు 16 నవంబర్ 2022 నుంచి విధులకు హాజరుకాకుండా అనధికారికంగా గైర్హాజరవుతున్నట్లు అధికారులు గుర్తించారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అనధికారిక గైర్హాజరు నేపథ్యంలో తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు1991లోని రూల్ 8 ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని డీఈవో పేర్కొన్నారు. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయ పరిధిని విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



ప్రజాపక్షం/గణపురం: రాష్ట్రంలోని విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతమిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గణపురంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించి బతుకమ్మ వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మధ్యాహ్న భోజన పథకం దోహదపడుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



ప్రజాపక్షం/చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బి శ్రీదేవి అధ్యక్షతన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో పండగ వాతావరణం నెలకొంది. తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి అధ్యక్షత వహించగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం యుగంధర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించబడ్డాయి. కళాశాల అధ్యాపకులు, బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల తో జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి పేర్కొన్నారు.



## 'షైన్' హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులు, ఉపాధ్యాయినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేస్తూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయాల పట్ల అభిమానం పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూ డా గౌరవించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో ముందస్తు బతుకమ్మ వేడుకలు పాఠశాలలో పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తి, సృతజనాత్మకత పెంపొందించాలి



ప్రజాపక్షం/గణపురం: విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గణపురం పిఎం శ్రీ మోడల్ స్కూల్‌లో భారత్ రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మండల కన్వీనర్ మంద మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరుకల తిరుపతి ముఖ్య అతిథిగా, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు, జట్లబోయిన సాంబయ్య, బిజెవైఎం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఉడుత నాగరాజు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుప్పటి భద్రయ్య, మాదాసు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/రేగొండ: కొత్తపల్లిగోరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించాలనుకునే నిర్వాహకులు తెలంగాణ పోలీస్‌శాఖ అధికారిక పోర్టల్ ద్వారా ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ త్రిలోక్‌నాథ్ రెడ్డి సూచించారు. విగ్రహాల ఏర్పాటుతో పాటు ఉత్సవాల నిర్వహణలో శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా ఉత్సవ కమిటీలు, గ్రామ ప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు కోసం https://policeportal.t spo lice.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, సంబంధిత సేవను ఎంపిక చేసుకొని అవసరమైన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు పోలీస్‌శాఖకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

### చిన్నారుల ఆరోగ్యం, పోషణలో కీలకపాత్ర



ప్రజాపక్షం/టేకుమట్ల: అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బిజెపి మండలాధ్యక్షుడు గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో దుబ్యాల, మందలోరిపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు.గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఆశా వర్కర్ల పాత్ర మరువలేనిదన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సేవలు ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, యువమోర్చా జిల్లా నాయకుడు పంజాల కుమార్ గౌడ్, జిల్లా నాయకుడు కుర సురేందర్ రెడ్డి, మండల నాయకులు గుండెబోయిన తిరుపతి, చిట్యాల విజయ్‌కుమార్, బూత్ అధ్యక్షుడు పల్లె శ్రీకాంత్, వీరారెడ్డి శ్రీకాంత్, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ...



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పూలను పూజించే సంప్రదాయం... ప్రకృతిని ఆరాధించే సృంస్కృతి.. ఆడపడుచుల ఆత్మీయతను చాటే వేడుక.. వెరసి బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక ఉత్సవం.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో విడదీయలేని భాగం. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం, కుటుంబ సభ్యులతోఆనందాన్ని పంచుకోవడం,సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశం. పెద్దల ఆమావాస్య సందర్భంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు రోజు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహిస్తారు. పల్లేల్లో బతుకమ్మ పాటలు, వినిపిస్తూ, రంగురంగుల బతకమ్మలతో మహిళలు చేసే సందండి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుంది.

**పెద్దల అమావాస్యతో బతుకమ్మ సందడి ప్రారంభం ...**

జగదేవ్‌పూర్ మండలంలో బతుకమ్మ పండుగకు పెద్దల అమావాస్యతో సంప్రదాయ బద్దంగా శ్రీకారం చుడుతారు. మహిళలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని పండుగ ఏర్పాట్లలో నిమగ్నమవుతారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభిస్తారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, ప్రకృతిని, పర్యావరణాన్ని,గొప్ప సంప్రదాయం, ప్రకృతితో మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ చాటిచెబుతుంది. వర్షకాలం ముగింపు సమయంలో విరబూసే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడంతో ప్రకృతిలోని అందాలను ప్రతిబింబిస్తుంది. స్థానికంగ లభించే పూలకు ఈ పండుగలో విశేష ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది.

**ఆడపడుచుల ఆత్మీయ వేడుక...**

పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు,కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ సంబరాలు చేసుకుంటారు. ఈ వేడుకలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయి. బతుకమ్మ పాటల్లో తెలంగాణ జీవన శైలి, గ్రామీణ సంస్కృతి,కుటుంబ అనుబందాలు, మహిళల భావోద్వేగాలు ప్రతిబింబిస్తాయి. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలు ఈ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

**తొమ్మిది రోజుల పండుగ ప్రత్యేకత..**

బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో జరుపుకుంటారు. ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకతతో మహిళలు నైవేద్యాలు సమర్పించి బతుకమ్మను పూజిస్తారు. అలాగే ఈ వేడుకలు మహిళల మధ్య స్నేహ భావాన్ని, ఐక్యతను,పెంపొందిస్తాయి. కులమత బేదాలకు ఆతీతంగా మహిళలు ఒక చోట చేరి పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలోని గొప్పతనాన్ని చాటుతుంది. ఆధునిక కాలంలోను బతుకమ్మ పండుగ తన ప్రత్యేకతను నిలుపుకుంటొంది. యువతులు,చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొంటూ తమ సంప్రదాయాలను తెలుసుకుంటున్నారు. పల్లేల నుండి పట్నాల దాక ఈ పండుగ శోభ కన్పిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని వీధులు, పట్టణాల్లోని కాలనీలు బతుకమ్మ పాటలతో మార్మోగుతాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, ఆలంకరించిన బతుకమ్మలతో వేడుకల్లో పాల్గొంటారు. చివరి రోజైన తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయి.

## పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పూలను పేర్చి బతుకమ్మను కొలిచారు. చప్పట్లతో పాటలు పాడుతూ చుట్టూ తిరిగి ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల తో శుక్రవారం పాఠశాలలు సందడిగా మారాయి. దసరా సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని పండుగ శోభను తీసుకొచ్చారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థులు సందడి చేశారు. ఆటపాటలతో పాఠశాల ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులు ఈ వేడుకలద్వారాచాటిచెప్పారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేలా ఇలాంటి వేడుకలు దోహద పడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల కేరింతలు, బతుకమ్మ పాటలతో పాఠశాలల్లో పండుగ సందడి నెలకొంది.



## సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ (ఎంఎఎన్‌పి) పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలు అందజేశారు. శుక్రవారం మండలంలోని ఆలీరాజ్‌పేట రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ చైర్మన్ కనకయ్యగౌడ్, ఎఓ వసంతరావు రైతులకు 70 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగ సాగును ప్రోత్సహించేందుకు జగదేవ్‌పూర్ మండలంలో 50ఉచిత శనగ మినికిట్లు, 14.88 క్వింటాళ్ల శనగ విత్తనాలు రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ



కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చెరుకు లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు ఎల్లేశ్, పద్మరావు, ఆత్మ డైరెక్టర్లు బ్రహ్మాచారి,మల్లారెడ్డి,బస్వారెడ్డి, మధు,ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం / మెదక్ :** మెదక్ జిల్లాలో ఉన్న భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్ల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పెండింగ్ భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలనీ అధికారులను ఆదేశించారు.భూ భారతి దరఖాస్తులను ఆర్డీవో,తహసిల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు.



భూభారతి దరఖాస్తులలో జిల్లా స్థాయి ప్రజావాణి దరఖాస్తులు, రాష్ట్రస్థాయి ప్రజావాణి దరఖాస్తులు, ఎస్సీ ,ఎస్టీ బీసీ కమిషనర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను ఏ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయో తెలుసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్,మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాహాసిల్దార్లు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** పూలను పూజించే పండుగ.. ప్రకృతిని ఆరాధించే వేడుక.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఆటపాటలకు, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు తెలంగాణ నేల అందాలను, పల్లె సంస్కృతిని, పూల పరిమళాలను ఒకచోట చేర్చే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. రంగురంగుల తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో అలంకరించే బతుకమ్మ మన ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. పూలను పేర్చి బతుకమ్మను కొలవడం వెనుక ప్రకృతి పట్ల ప్రేమ, జీవన సౌందర్యం, సమాజ ఐక్యత దాగి ఉన్నాయి. పూలలో పరిమళం.. బతుకమ్మలో సౌభాగ్యం.. తెలంగాణ గుండెల్లో సంస్కృతి.. మన పండుగలో ఆత్మీయ! అన్నట్లుగా బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో



ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. చెరువులు, పల్లెలు, వాడవీధులు బతుకమ్మ పాటలతో మార్మోగే ఈ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంప్రదాయాల గొప్పతనానికి అద్దం పడుతుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారు మాట్లాడుతూ, మన పండుగలు కేవలం వేడుకలు మాత్రమే కావని, అవి మన సంస్కృతికి మూలస్తంభాలని, మన సంప్రదాయాలకు జీవనాధారాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులకు తెలంగాణ పండుగల విశిష్టతను తెలియజేయడం, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాల పట్ల అవగాహన, ప్రకృతి పట్ల ప్రేమ, సమాజం పట్ల ఐక్యతాభావం పెంపొందుతాయని ఆయన అన్నారు. పూలను పేర్చితే బతుకమ్మ, పాటలు పాడితే పండుగ సందడి.. సంప్రదాయాన్ని నిలిపితే తెలంగాణ గౌరవం, భావితరాలకు అందిస్తే మన సంస్కృతికి చిరంజీవత్వం అనే సందేశాన్ని ఈ ముందస్తు బతుకమ్మ సంబరాలు చాటిచెప్పాయి. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, అమూల్య, జయసుధ, రాధిక, శైలజ,అర్చన, సునీత, రేణుకాదేవి, ప్రశాంతి దేవి, వెంకటస్వామి, ఖదీర్ పాషా, విజయ్, రాజు, మహేష్ మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం / నిజాంపేట్:** దేవుళ్లకు పువ్వులు పెట్టి పూజిస్తాం, కానీ పువ్వులనే దేవుళ్ళుగా భావించి పూజించే పండగ బతుకమ్మ పండగనేనని ప్రధానోపాధ్యాయురాలు సాగరిక అన్నారు. నిజాంపేట మండలం నస్కల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ముందుగానే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైన పండగని, మహిళలు నూతన వస్త్రాలు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, మహిళలు ఆటలు ఆడుతారని పేర్కొన్నారు. బొడ్డెమ్మ తో మొదలుకొని తొమ్మిది రోజులపాటు తీరొక్క పువ్వు, తీరొక్క పేరుతో పిలువబడి గుర్తింపు పొందిన తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ అని ఆమె కొనియాడారు. అలాగే నంద గోకుల్, రాంపూర్ పాఠశాలలో కూడా బతుకమ్మ వేడుకలు పిల్లలతో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.

## ప్రతీ నిరుద్యోగికీ గ్రంథాలయం ఒక గురువు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** నిరుద్యోగ విద్యార్థులకు గ్రంథాలయం ప్రతి పాఠ్యాంశం,జ్ఞానాన్ని ఇచ్చే విధంగా ఉండాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ అధికారులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచాలి,గ్రంథాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిద్దిపేటలో ఉన్న గ్రంథాలయ బిల్డింగ్ పైకప్పు గురించి ఎఈ,గ్రంథాలయ సిబ్బందితో మాట్లాడినారు,అలాగే గజ్వేల్,దుబ్బాక,దౌల్తాబాద్‌లలో నూతన భవనాలు నిర్మాణాల గురించి చర్చించారు. వర్గల్,బెజ్జంకిలలోని భవనాల రిపేరు,పర్నిచర్ల గురించి సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూచన్‌పల్లి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం / మెదక్ :** హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్‌ఎస్ కూచన్‌పల్లి పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల సంప్రదాయ దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఉపాధ్యాయురాలు సంతోషి కుమారి, గంగమని, కృష్ణవేణి , విమల , రుక్మిణి, శృతి , స్వప్న, ఉపాధ్యాయ బృందం పంతంగి శ్రీనివాస్,మల్లారెడ్డి , రాజేందర్ రెడ్డి ఎల్లం, రాజు, వినోద్, శశి కుమార్, సందీప్ రెడ్డి,. సందీప్ కృష్ణ, శశి కుమార్ రెడ్డి త్యార్ల శ్రీనివాస్, చక్రపాణి , తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు శానిటరీ కిట్స్, పంపిణీ



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** బతుకమ్మదసరా పండుగల సందర్భంగా కొమురవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్.కరుణాకర్, ఉపసర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి శానిటరీ కిట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను వారు అభినందించారు. ఎండ, వానలను లెక్కచేయకుండా వీధులను శుభ్రంగా ఉంచడం, చెత్తను తొలగించడం, పరిసరాల పరిశుభ్రతను కాపాడటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి పండుగ వేళ ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి ఆహ్వాన పత్రిక

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈనెల 11వ తేదీన ప్రారంభం కానుండగా, శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## రాంపూర్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**ప్రజాపక్షం /అల్లాదుర్గం:** మండల పరిధిలో గల రాంపూర్ గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి గ్రామ సర్పంచ్ గోపాలరెడ్డి కలిసి స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడి నుండైనా ఈ స్మార్ట్ రేషన్ కార్డ్ తో బియ్యం తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందించే పథకాలకు రికార్డు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జి పి ఓ మల్లయ్య ఉప సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి విలేజ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి సాయిలు డీలర్ సాయిలు వార్డు మెంబర్స్ ప్రవీణ్ గౌడ్ తలారి వెంకటేశం అజ్జ రమేష్ సాయగుడ్ రవి రఘురామ్ రెడ్డి షరీఫ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**ప్రజా పక్షం/ రేగోడు:** మోడల్ కళాశాల నుండి రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులురేగోడు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రేగోడు పిఎంసి మోడల్ కళాశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావు పేటలో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన స్వాతి ఎంపీసీ ద్వితీయ సంవత్సరం సిహెచ్ లక్ష్మి బైపిసి ద్వితీయ సంవత్సరం రజిత బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి పద్యాలు తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ,దసరా పండుగలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ,దసరా పండుగలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పాలక మండలి సమావేశాన్ని బతుకమ్మ,దసరా పండుగల దృష్ట్యా ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ,దసరా పండుగలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా వీధి దీపాలను ఏర్పాటు చేశామని,ఆడపడుచులు బతుకమ్మ ఆడుకోవడానికి స్థలాలను శుభ్రపరచామన్నారు. గ్రామంలో పండుగలను పురస్కరించుకొని అన్ని రకాల వసతులను గ్రామ పంచాయతీ తరుపున ఏర్పాట్లు చేస్తున్నామని,అందుకు గ్రామ ప్రజలు కూడా గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్‌పిఎల్ వ్యవస్థాపకుడు నూతన వస్త్రాలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దసరా పర్వదినం పురస్కరించుకొని తల్లిదండ్రులు లేని పిల్లలకు ఎస్‌పిఎల్ వ్యవస్థాపకుడు వినోద్ మోదాని ఆధ్వర్యంలో శుక్రవారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూపేద విద్యార్థులకు కొత్త బట్టలు బట్టలు అందచేయటం సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా తమ పాఠశాలలో లయన్స్ క్లబ్, ఎస్పి ఎల్ ఆధ్వర్యంలో సహాయకార్యక్రమాలు చేయడం పలువురికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ వినోద్ మోదాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని అలవర్చు కోవాలన్నారు. తమ సంపాదనలొ కొంత బాగా సేవ చేయడం ఎంతో తృప్తినిస్తున్నదన్నారు. విద్యార్థులు చిన్ననాటి ఇవ్వడం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు కలసికట్టుగా స్నేహాభావంతో మెలగాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల పదవ తరగతి టాపర్స్ కు బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, ఎస్పిఎల్ ప్రతినిధులు వీరబత్తిని సత్యనారాయణ. ఎ. పాండురంగం,బిఎల్ శ్రీనివాస్. రాజ్ బహదూర్ రెడ్డి ఉపాధ్యాయులు చీకొ టి చంద్రశేఖర్, పల్లె శ్రీనివాస్. కె వి కె చారి, శ్రీకాంత్ బాలకృష్ణ, దినేష్, శైలజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బక్వాస్ సర్వే వద్దని పట్టాదారుల ఆవేదన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మా భూమి విషయంలో లేని పోని వివాదాలు సృష్టిస్తూ మమ్మల్ని గందరగోళానికి గురి చేస్తున్నారని పట్టాదారులు పావని, ప్రవీణ్‌రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో ఇదే గ్రామానికి చెందిన దొంతి ప్రభాకర్‌రెడ్డి వద్ద సర్వేనంబర్ 285లో 3ఎకరాల భూమిని కొనుగోలు చేశామని, గత 5సంవత్సరాలుగా లేని వివాదాన్ని ఇప్పుడు మీ భూమిలోకి 288 సర్వేనంబర్ వస్తుందంటూ కొత్త వివాదం సృష్టిస్తున్నారని తెలిపారు. పట్టాదారులకు, చుట్టుపక్కల రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కనీసం ఫోన్ ద్వారా కూడా సమాచారం ఇవ్వకుండానే 288 సర్వేనంబర్‌కు అనుకొని ఉన్న 285లోని మా భూమిలో ఏ విధంగా ఏడీ సర్వే చేస్తారని రైతులు ప్రశ్నించారు. పట్టాదారులు లేకుండా ఏడీ సర్వే నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి బక్వాస్ సర్వేను నిలుపుదల చేయాలని, చుట్టుపక్కల పట్టాదారులు సమక్షంలోనే సర్వేచేయాలని లేదంటే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. రైతులు వచ్చిన సమయంలో భూమి సర్వేకు వస్తామని ఏడీ చెప్పారని, ఆ రోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పొద్దంతా భూమి వద్దనే ఉన్నా మెదక్ ఏడీ అక్కికి రాలేదని, ఆయనకు ఫోన్ చేస్తే తాను మెదక్ మీటింగ్‌లో ఉన్నానని, ఈ నెల 13న నోటీసులు జారీ చేసి తిరిగి సర్వేకు వస్తామని బదులివ్వడం పలు అనుమానాలకు తావిస్తోందని రైతులు న్నారు.

## ఎమ్మెల్యే కెసిఆర్ కోసం ఎదురుచూస్తున్న గజ్వేల్ ప్రజలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ ప్రజలు కేసిఆర్ ను నమ్మి ఓటేసిన పాపానికి తగిన మూల్యం చెల్లించుకుంటుండగా, ఆయన ఇక్కడి ప్రజల ఆశీస్సులతో కేబినెట్ ర్యాంకు హోదాను పొంది ఫాంహౌజ్ కు పరిమితం కావడం దురదృష్టకరమని టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ నిర్లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ వంటి పథకాలు నిలిచి పోగా, రూ కోట్లు వెచ్చించి నిర్మించిన రింగురోడ్డు నిరుపయోగమైందని విమర్శించారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్ ఇప్పటి వరకు రూ.2 కోట్ల వరకు ప్రభుత్వ సొమ్ము, సదుపాయాలు పొందగా, ఆయన కోసం నిర్మించిన క్యాంప్ కార్యాలయం పార్టీ నేతల జల్సాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కెసిఆర్ వస్తాడని, తమ సమస్యలు తీరుస్తాడని ఎదురు చూస్తున్న గజ్వేల్ ప్రజల ఆశలు నీరుగారి పోతుండగా, ఇక్కడి పేద బడుగు బలహీన వర్గాలు అనాథలుగా, దిక్కులేని వారిగా మారినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ అడిగితేనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు ఇస్తానంటుండగా, మరి మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఇక్కడి ప్రభుత్వ భవనాలు అలంకార ప్రాయంగా మారగా, ఆసుపత్రుల్లో పేరుకు పోయిన సమస్యలు ప్రజలను వెక్కిరిస్తున్నట్లు చెప్పారు. మహతి ఆడిటోరియంను అద్దెకు ఇస్తుండడం సిగ్గుచేటని, అభివృద్ధి పేరిట ప్రభుత్వ నిధులను నేతలు పక్కదారి పట్టించగా, విద్యుత్, తాగునీరు, వైద్యం, రోడ్లు తదితర సమస్యలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఫాంహౌజ్ వీడి కెసిఆర్ బయటకు వచ్చే విధంగా ప్రజలను ఐక్యం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎడ్ల నర్సింలు, లింగని రాజు, కూరాకుల శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, స్వామి, కనకసేన, కుమార్, కరుణాకర్, గణేష్ పాల్గొన్నారు.

## ఆకునూర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమిపూజ

**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల మండలం ఆకునూర్ గ్రామపంచాయితీకి చెందిన 2వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ కొమ్ము రవి పాలకవర్గం సభ్యులతో కలసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. చాలా సంవత్సరాలుగా గ్రామ ప్రజలు డ్రైనేజీ నిర్మాణం లేక మురికి నీరుతో ప్రజలు తీవ్ర ఇబందులు పడుతున్న దృష్ట్యా పాలకవరగం సహకారంతో ప్రత్యేక చొరవతో వార్డులను అభివృద్ధి పరుస్తున్నట్లు వార్డు సభ్యురాలు అందె లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, 4 వవర్డు సభ్యులు సూరి అనిత, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య పనులు, కొత్త పెన్షన్ పరిశీలన



**ప్రజాపక్షం/పాపన్నపేట :** గ్రామంలోని పారిశుధ్య పనులను, కొత్తగా మంజూరైన పెన్షన్ ల వివరాలను పరిశీలించి.జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) యాదయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో పర్యటించారు. పారిశుద్ధం, వీధి దీపాలు, త్రాగునీటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ రజిత రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రమేష్ కు సూచించారు. అనంతరం గ్రామానికి మంజూరైన కొత్త పెన్షన్లను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ రజిత రాజశేఖర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## కరెంటు కోతలపై సబ్‌స్టేషన్ ముందు రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని పంటలు ఎండిపోతున్నాయని బోరుబావులకు ఇచ్చే విద్యుత్తు కోతల్లేకుండా ఇవ్వాలని రైతులు శుక్రవారం విద్యుత్ సబ్టేషన్ వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయంతో బోరుబావుల కింద నీరు సరిపోక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు వ్యవసాయానికి ఇచ్చే కరెంటు సక్రమంగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఓ పక్క కరెంటు కోతలు మరో పక్క అడివి పందుల బెడదతో పంటను కాపాడలేకపోతున్నామని అన్నారు పంటను కాపాడుకునేందుకు 15 రోజులు వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ ఇవ్వాలని అడవి పందుల బెడద కోసం రాత్రి సమయంలో సింగిల్ ఫేస్ కరెంటు సరఫరా చేయాలని విద్యుత్ అధికారికి నరసింహ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్వాల్ పల్లి రేగోడు చౌదర్పల్లి మర్పల్లి రైతులు ఉన్నారు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకొని ఎస్సై పోచయ్య సబ్ స్టేషన్ వద్ద చేరుకున్నారు.

## కరెంటు కోతలపై రైతన్న కన్నెర్ర



**ప్రజాపక్షం/పాపన్నపేట :** పంటలకు నీరందించాల్సిన వేళ కరెంటు కోతలు.. కళ్లముందే ఎండిపోతున్న పంటలు.. అధికారుల తీరుపై అన్నదాతల ఆగ్రహం.! అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి సబ్‌స్టేషన్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మెదక్‌బోడ్మట్‌పల్లి రహదారిపై దాదాపు రెండు గంటల పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయానికి సకాలంలో విద్యుత్ అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లు, ఏఈ నర్సింలు ఆందోళన స్థలానికి వచ్చి తమ సమస్యలకు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, బీకొండ రాములు, కిసాన్ మోర్చా నాయకులు, ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ విజయ్‌కుమార్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పోలీసు శాఖలో క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన సిబ్బందిపై సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ కఠిన చర్యలు తీసుకున్నారు. ఇటీవల చోటుచేసుకున్న క్రమశిక్షణా రాహిత్య ఘటనకు సంబంధించి ములుగు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ విజయ్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఈ ఘటనతో ప్రమేయం ఉన్న ములుగు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుధాకర్, గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సురేష్‌లను సి.ఎ.ఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.

